# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లిపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 291 సోమవారం 14- 04 - 2025 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209





# టెట్రా ప్యాకెట్లలో మద్యం

- 60,90,180 ఎంఎల్ ప్యాకెట్లుగా విక్రయించాలని నిర్ణయం
- ఇప్పటికే కర్ణాటకలో అమలు
- తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో విక్రయాలు
- ప్రభుత్వంతో మెక్‌డొవెల్స్ కంపెనీ మంతనాలు

**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది.ఇప్పటికే కర్ణాటకలో ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు.ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్,90 ఎంఎల్,180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మేందుకు రెడీ అవుతున్నారు.సీసాల్లో దొరుకుతున్న మద్యం కంటే టెట్రా ప్యాకెట్ల ధర తక్కువగా ఉండనుంది. ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ. 120గా ఉండగా, టెట్రా ప్యాకెట్లలో అది రూ. 100కే లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రానుంది. కర్ణాటకలో మెక్‌డొవెల్స్ నంబర్ వన్ కంపెనీ 90 శాతం టెట్రా ప్యాకెట్లలోనే మద్యం విక్రయాలు జరుపుతోంది. రాష్ట్రంలోనూ అదే తరహాలో విక్రయానికి ముందుకొచ్చింది. ఇందుకోసం ఆ కంపెనీ ప్రతినిధులు రెండుసార్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కలిసి టెట్రా ప్యాకెట్ల వల్ల ఖర్చు తగ్గడంతోపాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు, కంపెనీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. టెట్రా ప్యాకెట్లపై ప్రజల్లో స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ టెట్రా ప్యాకెట్లను విక్రయించాలన్న చర్చ కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. కాగా, తెలంగాణలో మొత్తం 2,620 వైన్ షాపులు, 1,117 వరకు బార్లు ఉన్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతోంది.

## సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు: ఎమ్మెల్యే హరీశ్ రావు..



**తెలంగాణ ముచ్చట్లు :** సిద్దిపేట జిల్లా: సన్నబియ్యం పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలకు ఏ విధంగా నూకలు లేని సన్నబియ్యం ఇచ్చామో, అదే విధంగా కాంగ్రెస్ హామీ మేరకు అర్హులందరికీ స్వచ్ఛమైన బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో మాజీ మంత్రి సమావేశం అయ్యారు. ఈనెల 27న వరంగల్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..” దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారింది. జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో ఆ పార్టీ లేదు. తెలంగాణలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్?గా ఓడిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి వీలులేకుండా పోయింది. రేవంత్ పాలనపై ప్రజలు విసిగిపోయారు. వ్యాపారాలు నడవడం పేదని వ్యాపారులు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇళ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నారు. దేవుడిపై ఒట్టు పెట్టి ఆయన్నే మోసం చేసిన వ్యక్తి రేవంత్.

## ప్రాణభయంతో ఇళ్లు వీడిపోయిన 400 మందికి పైగా హిందువులు


**తెలంగాణ ముచ్చట్లు :** కోల్‌కతా: వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో హింసాకాండ కొనసాగుతుండటంతో హిందువులు ప్రాణాలు అరచేతిల్లో పెట్టుకుని ఇళ్లు వదిలిపెట్టి పారిపోతున్నారని బీజేపీ నేత సువేందు అధికారి తెలిపారు. ఇంతవరకూ 400 మందికి పైగా హిందువులు ప్రాణభయంలో ఇళ్లు వీడినట్టు 6లో

## ఇంకా దొరకని ఆరుగురి ఆచూకీ..!

**తెలంగాణ ముచ్చట్లు :** రోజులు గడుస్తున్నాయి.. వారాలు మారుతున్నాయి.. నెలలు పూర్తవుతున్నాయి.. %వాూదీజ% రెస్క్యూ ఆపరేషన్ మాత్రం కొలిక్కిరావడం లేదు. ఘటన జరిగి 50 రోజులు పూర్తయినా.. ఇంకా ఆరుగురి ఆచూకీ మాత్రం లభించలేదు. మరోవైపు సహాయక బృందాలు అలుపెరగకుండా శ్రమిస్తూనే ఉన్నాయి. మరోవైపు తమ వారి జాడ కోసం కళ్లు కాయులు కాచేలా ఎదురుచూస్తున్నాయి బాధిత కుటుంబాలు.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(%వాూదీజ%) టన్నెల్‌లో ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. టన్నెల్లో విధులు నిర్వహించడానికి కార్మికులు, ఇంజినీర్లు, మిషన్ ఆపరేటర్లు 50 మంది లోపలికి వెళ్లగా ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టం మీద 42 మంది ప్రాణాలతో బయటపడ్డారు. మిగిలిన ఎనిమిది మంది లోపల చిక్కుకుపోయారు. ఘటన జరిగిన గంటల వ్యవధిలోని సహాయక చర్యలు మొదలయ్యాయి. మార్చి 9న పంజాబ్‌కు చెందిన మిషన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్, మార్చి 25న యూపీకి చెందిన కంపెనీ ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాలను వెలికి 2లో



## భారత ఫార్మా కంపెనీ గోడౌన్‌పై రష్యా మిస్సైల్ దాడి!



**తెలంగాణ ముచ్చట్లు :** శనివారం తెల్లవారుజామున ఉక్రెయిన్‌లోని కైవ్‌లోని ఒక భారతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీ గోడౌన్‌ని రష్యా క్షిపణి ఢీకొట్టిందని భారతదేశంలోని ఉక్రెయిన్ దేశ రాయబార కార్యాలయం ఆరోపించింది. భారతదేశంతో ‘ప్రత్యేక స్నేహం’ ఉందని చెబుతూనే రష్యా ఉక్రెయిన్‌లోని భారతీయ వ్యాపారాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించింది.ధ్వంసమైన గిడ్డంగి ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ అనే ఫార్మాస్యూటికల్ కంపెనీకి చెందినది. నివేదికల ప్రకారం, కుసుమ్ హెల్త్‌కేర్ మానవతా ప్రయోజనాల కోసం ఉపయోగించే అవసరమైన వైద్య సామాగ్రిని నిల్వ చేసింది. ఈ కంపెనీ భారతీయ వ్యాపారవేత్త రాజీవ్ గుప్తా యాజమాన్యంలో ఉంది. “ఈరోజు, ఉక్రెయిన్‌లోని భారతీయ ఔషధ సంస్థ కుసుమ్ గిడ్డంగిని రష్యా క్షిపణి ఢీకొట్టింది. భారతదేశంతో ‘ప్రత్యేక స్నేహం’ అని చెప్పుకుంటూనే, మాస్కో ఉద్దేశపూర్వకంగా భారతీయ వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుంది. పిల్లలు, వృద్ధుల కోసం ఉద్దేశించిన మందులను నాశనం చేస్తోంది” అని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో తెలిపింది. మరి దీనిపై భారత ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## నాకు మంత్రి పదవి రాకుండా చూస్తోంది అతనే: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి..



**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి జానారెడ్డిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జానారెడ్డి, మరికొంతమంది వ్యక్తులు తనకు మంత్రి పదవి రాకుండా ధృతరాష్ట్రుడు పాత్ర పోషిస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని.. కెపాసిటీని బట్టి వస్తుందన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పదవిపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..”మంత్రి పదవి అనేది అలంకారం కాదు ఓ బాధ్యత. దాన్ని గుర్తించి ప్రజలకు మంచి చేయాలి. తెలంగాణను గతంలో పాలించింది కుటుంబ పార్టీ. వారికి వంగి వంగి దండాలు పెట్టిన వారికే మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్ అనేది జాతీయ పార్టీ.. బడుగు బలహీన వర్గాల పార్టీ. నాకు మంత్రి పదవి ఇస్తే కిరీటంలా కాదు.. బాధ్యతగా భావిస్తా. నాలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదేపదే అడుగుతుంటే చాలా బాధేస్తోంది.ఒక 2లో

## సవతి తల్లి మీది..

### తెలంగాణ తల్లి మాది: కవిత



**తెలంగాణ ముచ్చట్లు :** మనోహరాబాద్, ఏప్రిల్13 ‘సవతి తల్లి మీది.. తెలంగాణ తల్లి మాది’ అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారంలో 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273
తెలుగు దిన పత్రిక
సోమవారం 14-04- 2024


## నాకు మంత్రి పదవి రాకుండా చూస్తోంది అతనే: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి..

ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా? అని ఓ వ్యక్తి అంటున్నారు. దేశం తరపున క్రికెట్లో అన్నదమ్ములు యూసుఫ్ పటాన్, ఇర్ఫాన్ పటాన్ ప్రాతినిధ్యం వహిస్తే లేనిది మంత్రి పదవులు ఇద్దరికి ఇస్తే తప్పా. మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదు.. కెపాసిటిని బట్టి వస్తుంది. 30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి నేడు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి మంత్రి పదవి ఇవ్వాలని గుర్తొచ్చింది. హైదరాబాద్, మహబూబ్ నగర్ , మెదక్ లాంటి జిల్లాల్లో మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఇచ్చినా ఎంపీలు గెలవలేదు. భువనగిరిలో ఒక ఎమ్మెల్యేగా నేను గెలిపించా. నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు, జానారెడ్డి లాంటి వ్యక్తులు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి అంటే గల్లా ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే స్థితిలో ఉండడని" చెప్పారు.

## సవతి తల్లి మీది.. తెలంగాణ తల్లి మాది: కవిత

నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రకు ముఖ్య అతిథులుగా కవితతో పాటు ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని కోదండరామ చంద్రస్వామి ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మళ్లీఅధికారంలోకి వస్తుందని, అప్పుడు మళ్లీ తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు కవితకు వినతిపత్రం అందజేశారు.

## ప్రాణభయంతో ఇళ్లు వీడిపోయిన 400 మందికి పైగా హిందువులు

సామాజిక మాధ్యమం "ఎక్స్"లో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, బాధితులు తమ గోడు వెళ్లబోసుకుంటున్న వీడియోలను ఆయన షేర్ చేశారు. వక్ఫ్ వ్యతిరేక ఆందోళనలతో ముర్షిదాబాద్ జిల్లాలో గత రెండ్రోజులుగా హింసాకాండ కొనసాగుతోంది. శుక్రవారం మైదలైన నిరసనల్లో ఆందోళనకారులు పోలీసు వాహనాలు సహా పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దుకాణాలను లూటీ చేశారు. శనివారం కూడా పలుచోట్ల ఉద్రిక్తతలు కొనసాగాయి. ఈ ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, సుమారు 150 మందిని పోలీసులు అరెస్టు చేశారు. దీంతో కేంద్ర బలగాలను మోహరించాలంటూ కోల్‌కతా హైకోర్టు శనివారంనాడు ఆదేశాలు జారీ చేసింది.

## సకల జనుల శ్రేయస్సుకు యు.టి.ఎఫ్.పోరాటం: కె.శ్రీదేవి(మండల ఉపాధ్యక్షురాలు)

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలోని నందూరి సీతారామమ్మ స్మారక టి.ఎస్. యు.టి.ఎఫ్.ప్రాంతీయ కార్యాలయంలో టి.ఎస్.యు.టి.ఎఫ్.12 వ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా యు.టి.ఎఫ్.ఎర్ర జెండానుసీనియర్ కార్యకర్త,మండల ఉపాధ్యక్షురాలు కనమతరెడ్డి శ్రీదేవి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ యు.టి.ఎఫ్. సంఘంలో తాను సభ్యురాలిగా నాయకురాలిగా పని చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.అధ్యయనం,సామాజిక స్పృహ లక్ష్యంతో ఏర్పడిన యు.టి.ఎఫ్ చేసే పోరాటాలు ఉపాధ్యాయుల సమస్యలపై మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం,పీడిత ప్రజలకు,కార్మికులకు,విద్యార్థులకు,నిరుద్యోగులకు దోహదపడుతున్నాయన్నారు.
సమావేశానికి జిల్లా కార్యదర్శి డి. ఉమామహేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఆవిర్భావ సభలో దమ్మపేట మండల అధ్యక్షులు ఆర్. రమేష్,సత్తుపల్లి మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కార్యదర్శులు కె.వి.రవీందర్ నాధ్,సూరయ్య,సీనియర్ నాయకులు రావెళ్ల అజయ్ కుమార్,సూర్యనారాయణ, నిర్మల్ కుమార్,బాల నాగేశ్వర రావు లు పాల్గొని ప్రసంగించారు.



# ఇంకా దొరకని ఆరుగురి ఆచూకీ..!

తీశారు. మిగిలిన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్రాలకు చెందిన 12 సంస్థల రెస్క్యూ సిబ్బంది నిరంతరం అన్వేషణ చేస్తున్నారు. 50 రోజులుగా అక్కడే ఉంటూ మృతదేహాలను వెలికి తీయడమే లక్ష్యంగా రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు. కానీ ఆరుగురి మృతదేహాల జాడమాత్రం తెలియడం లేదు.ప్రతి రోజూ మూడు షిఫ్టుల్లో సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాదం జరిగిన రోజు నుంచి ఇప్పటివరకు సుమారు 173 మీటర్ల మేర శిథిలాలను తొలగించారు. ఇక మిగిలిన 80 మీటర్ల దూరం ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ ప్రాంతంలో ఆరుగురి ఆచూకీ లభించే అవకాశం ఉందని సహాయక బృందాలు అంచనా వేస్తున్నాయి. టన్నెల్‌లో ప్రమాదం జరిగిన ఫేస్ భాగం నుంచి 43 మీటర్ల దూరంలో డీ1 పాయింట్‌గా.. అక్కడి నుంచి 20 మీటర్ల దూరంలో డీ2 పాయింట్‌గా నిర్ధారించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిమెంట్ సెగ్మెంట్లలో ఒకటి ఊడి కిందపడగా..మరొకటి వంగిపోయింది. దాంతో అక్కడ పైనుంచి నీటి ఊట వస్తోంది. సిమెంట్ సెగ్మెంట్ లేని ప్రాంతంలో మట్టి, రాళ్లు ఊడిపడే ప్రమాదం ఉండడంతో దానిని నో ఆపరేషన్ జోన్‌గా ప్రకటించారు. ఆ ప్రాంతం మినహా మిగిలిన ప్రాంతంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి.మరోవైపు టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్ విస్తరణకు కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లోనూ %ూాదీజ% రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. %ూాదీజ% సహాయక చర్యలపై ఇటీవల సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి.. ఆచూకీ దొరికే వరకు సహాయక చర్యలు కొనసాగాలన్నారు. నిపుణుల కమిటీ సూచనలతో ఎప్పటికప్పుడు ముందుకు వెళ్లాలని సూచించారు. రెస్క్యూ ఆపరేషన్స్ పర్యవేక్షణ కోసం ఐఏఎస్ శివశంకర్‌ను ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది. మరోవైపు ఈ ప్రమాదంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల కొనసాగింపు కూడా సందిగ్ధంలో పడింది.నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై ముందుకు వెళ్లాలని భావిస్తోంది ప్రభుత్వం.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!

### పతాకావిష్కరణ చేసిన సీనియర్ నేత యాకుబ్ అలీ!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

వేంసూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.సీనియర్ నేత సయ్యద్ యాకుబ్ ఆలీ ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి నిర్మల కుమారి మాట్లాడుతూ అధ్యయనం , అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలుగా పని చేసే ఏకైక సంఘం కేవలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాత్రమేనని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ అన్నివేళలా కృషి చేస్తుందని , హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో:మండల అధ్యక్షులు గుత్తా చంద్రశేఖర్,సత్యవాణి,సీనియర్ లక్ష్మయ్యబాబు, కొండేటి ప్రసాద్, భాస్కర్,రామశేషు,సతీష్,సలీం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

- వేసవి ముగిసేలోగా కాలువ పూడికతీత
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మత్తులు
- ఎన్ఎస్పి సిఈ రమేష్ కు మంత్రి తుమ్మల ఆదేశం



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని, రైతు అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ కెనాల్ ఆధునికరణ, మరమ్మత్తులు, తదితర అంశాలపై సూర్యాపేట ఖమ్మం సి రమేష్ బాబు తో మంత్రి తుమ్మల మాట్లాడారు. గత ఆగస్టు నెలలో వచ్చిన అకాల వర్షాలు వరదలకు కాలవలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మే నెల ఆఖరి వరకు కాలువల ఆధునికరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం నీరందించేలా పటిష్ట ప్రణాళికలతో నాణ్యత ప్రమాణాలు పాటించేలా మరమ్మత్తులు ఆధునికరణ చేయాలని సూచించారు. అకాల వర్షాలు వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కాలువలను పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన అన్నిచోట్ల మరమ్మత్తులు, ఆధునికరణ, కాలువ కట్టల బలోపేతం, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు.

**రైతు ప్రయోజనాలకు పెద్దపీట...**

గత ఏడాది వచ్చిన అకాల వర్షాలు వరదలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక కాలువలు చెరువుల గండ్లు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలలో భాగంగా ఆయా కాలువల మరమ్మత్తులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రధాన వనరుగా ఉన్న ఎన్ఎస్పి కాలువల ద్వారా చివరి భూములకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పలుగుల మరమ్మత్తులు ఆధునికరణ చేయాలన్నారు. రైతు ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

**ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం....**

తెలంగాణను పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీడు భూముల లేని తెలంగాణగా మార్చేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం సకాలంలో నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ చివరి ఎకరాకు నీరు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

**దేశానికే తలమానికంగా తెలంగాణ....**

తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. తెలంగాణ పంట ఉత్పత్తులలో ధాన్యాగారంగా నిలుస్తుందని వెల్లడించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు నెలవుగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని పేర్కొన్నారు. రైతు ఇంట సిరులు కురిపించేలా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు.

**నాణ్యతలో రాజీలేదు....**

నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా పనిచేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. సరైన సమయంలో నాణ్యత ప్రమాణాలతో పనులు సజావుగా చేపట్టాలన్నారు. ఇది నిర్వహణలో అలసత్వం లేకుండా సమన్వయంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు విత్తనాలు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సంక్షేమము లో తెలంగాణ దేశానికే ఆదర్శం

- అన్ని రాష్ట్రాల చూపు తెలంగాణ వైపు
- సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి సన్న బియ్యానికి ఏడాదికి 13,525 కోట్లు వెచ్చిస్తున్నాం
- 9,000 కోట్లు తో రాజీవ్ యువ వికాసం
- సన్నధాన్యం బోనస్ కు 2,675 కోట్లు ఖర్చు చేస్తున్నాం

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

గత పాలకులు 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు అన్నారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పది సంవత్సరాలపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు. సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురు చూసే వారికి గత ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకిత భావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలను ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం 21 వేల కోట్లు, రైతు భరోసా కు 18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు సాధించుకున్నారూ. వారి కలలు నిజం చేసే క్రమంలో ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి సాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు.

వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటి వరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం వివరించారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల!





**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో ఆదివారం ఉదయం వేద పాఠశాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.హరహర క్షేత్రం ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అర్చకులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. హరహర మహాదేవ క్షేత్రంలో శివునికి ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో:కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మల ని కలిసిన ఆంధ్ర రైతులు!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన ఆంధ్ర రైతులు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఐదు జోన్ల పామాయిల్ గెలలు దమ్మపేట మండలం, అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రషింగ్ కి అనుమతి ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేసిన రైతులు.ఆంధ్ర పామాయిల్ ఫ్రూట్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేసి తెలంగాణ ఓఆర్ఆర్ తో సమానంగా ఉందని నిర్ధారించడంతో ఐదు జోన్ల రైతులకి లాభం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# రెండు కుటుంబాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పరామర్శ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని గోళ్లపాడు గ్రామంలో శాబాదు సత్యనారాయణ రెడ్డి చనిపోగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కాచిరాజు గూడెం గ్రామంలో గుడిసుట్ల చిన్నలాలయ్య మరణించగా... వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, గుడిసుట్ల వెంకటేశ్వర్లు, నరసింహారావు, బోసు రెడ్డి, ఇడప నరసింహారావు, వెంకటరెడ్డి, ఉపేందర్, సంపెట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పోర్టల్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పోర్టల్ ను సోమవారం 14/04/25 రోజున సాయంత్రం 4 గంటలకు ఖిల్లా ఘణపురం మండలం పర్వతాపురం గ్రామంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించనున్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ధరణి పోర్టల్ ను రద్దుచేసి అదే స్థానంలో అన్నదాతలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే భూ భారతి పోర్టల్ ను ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమాన్ని వనపర్తి నియోజకవర్గంలోని పర్వతాపురం గ్రామంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లాంచింగ్ చేయనున్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతి



**తెలంగాణ ముచ్చట్లు ::** తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దేగావాత్ రమేష్ హెడ్ కానిస్టేబుల్ ఆదివారం నాడు మధ్యాహ్నం 1. 20 నిమిషాల సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం నాడు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ కు గుండెపోటు రావడంతో పోలీస్ సిబ్బంది సిపిఆర్ నిర్వహిస్తూ పోలీసు వాహనంలో మున్సిపల్ కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించాడు, రమేష్ కు ఒక కూతురు కుమార్తె ఉన్నారు కాగా రమేష్ మృతి పట్ల తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు తోపాటు పోలీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు

# టాలెంట్ టెస్టులు నిర్వహించకూడదు.

- శ్రీ చైతన్య స్కూలుకు గుర్తింపు లేదు.
- సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు.
- కార్పొరేట్ మోసాలపై సత్తుపల్లిలో నిరసన.

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లిలో నారాయణ స్కూల్ లో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుండగా
పలువురు ఆ పాఠశాలకు వెళ్లి ఆందోళన చేశారు. టాలెంట్ టెస్టులు పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను చేస్తున్న మోసాలపై నిలదీశారు.
అక్కడ ఆందోళన ఉద్రిక్త పరిస్థితికి దారి తీసిన విషయం స్థానిక మండల విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్లడంతో ఆయన నారాయణ స్కూల్ కి వెళ్లి పరీక్షను నిలుపుదల చేశారు.
విద్యార్థుల దగ్గర్నుంచి సమాధాన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.
టీచర్లను క్లాసులకు పంపడం ఆపి అడ్మిషన్ల కోసం సెలవు దినాలు, ఎండ, రాత్రి అని చూడకుండా
రోడ్ల వెంట తిప్పుతున్నారని, వారికి అడ్మిషన్లు టార్గెట్లు పెడుతున్నారని ఎంఈఓ దృష్టికి తెచ్చారు. టాలెంట్ టెస్టులు, అడ్మిషన్ టెస్టులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్చరించారు. టాలెంట్ టెస్ట్ విషయం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని డీఈవో ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో నిరసన కారులు ఆందోళన విరమించారు.
స్థానిక కార్పొరేట్ పాఠశాలల వారు తమ గొప్పను చాటుకునేందుకు, రాష్ట్రస్థాయి ర్యాంకులు తమవే అని ప్రకటించుకునేందుకు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాలలో పదవ తరగతి చదివిన
మెరిట్ విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చి తమ పాఠశాల తరఫున
ఫీజు కట్టి పరీక్షలు రాయించాలని
స్థానిక ప్రైవేట్ పాఠశాలల వారు ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు.
శ్రీ చైతన్య పేరిట స్కూలు లేదు.
సత్తుపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ చైతన్య పేరిట నడుస్తున్న పాఠశాలకు ఆ పేరుతో గుర్తింపు ఉందా?
అని విలేకరులు ఎంఈఓ ని అడిగారు.
శ్రీ చైతన్య పేరుతో తాము సత్తుపల్లి లో ఏ పాఠశాలకు గుర్తింపు ఇవ్వలేదని, గుర్తింపు లేని పాఠశాలలలో విద్యార్థులను చేర్చి మోసపోవద్దని ఈ సందర్భంగా ఎంఈఓ తల్లిదండ్రులకు సూచించారు.
కార్పొరేట్ మోసాలపై విచారించి చర్య తీసుకోవాలని సత్తుపల్లి డివిజన్ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం (టీఆర్ఎస్ఎమ్ఎ) ఎంఈఓ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేసింది.





# మరో 30 వేల ఎకరాల భూ సమీకరణకు రంగం సిద్ధం

**తెలంగాణ ముచ్చట్లు :** రాజధాని అమరావతి పునర్ నిర్మాణానికి కూటమి సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆ క్రమంలో రాజధాని భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ముందుకు వెళ్లాలని యోచిస్తోంది. ప్రస్తుతం 29 గ్రామాల్లోని 33 వేల ఎకరాల భూమిని రైతుల నుంచి రాజధాని కోసం.. ప్రభుత్వం ల్యాండింగ్ పూలింగ్ ద్వారా సేకరించింది. అయితే రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని మరో 30 వేల ఎకరాలకు పైగా భూమి సమీకరణకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమరావతి కోసం మరో 44 వేల ఎకరాల భూమి సమీకరణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. తూళ్లురు, అమరావతి, తాడికొండ, మంగళగిరిలో ఈ భూ సమీకరణ చేపట్టనున్నట్లు సమాచారం. అయితే రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే కేంద్రం ఓకే చెప్పింది. దీనికి తోడు రాజధాని గ్రామాలను తాకుతూ.. ఇన్నర్ రింగ్ రోడ్డు సైతం రానుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం రూరల్ మండలంలోని వాల్యాతండాలో రైతులు పండించిన సన్న రకం ధాన్యం సేకరించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అధికారులతో మాట్లాడుతూ.. కొనుగోళ్లలో జాప్యం లేకుండా సమర్ధంగా నిర్వహించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్థానిక నాయకులు పాపా నాయక్, జరపుల లక్ష్మణ్, ధరావత్



బాబు, రూప్ సింగ్, మార్తు ఉపేందర్, అజ్మీరా వెంకన్న, బానోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు అండగా నిలుస్తా.

- ఐఎంఏ వైద్యుల పునశ్చరణ తరగతుల ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- పార్కింగ్ సమస్య అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అభయం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజలకు వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్లందరికీ అండగా నిలుస్తానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ ) ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన డాక్టర్ల పునశ్చరణ శిబిరాన్ని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య జాగ్రత్తపై ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు. పార్కింగ్ అనుమతుల విషయంపై కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, లైసెన్స్ క్లియరెన్స్ సమస్య పరిష్కారానికి కూడా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో..: వైద్యులు కంభంపాటి నారాయణరావు, బొల్లికొండ శ్రీనివాస్ రావు, కుసుమరాజు రవికుమార్, సతీష్ నారాయణ చౌదరి, జీవీ. మురళి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.






# కాచివాని సింగారం ప్రాథమిక పాఠశాలలో దోమల తెరలు ఏర్పాటుచేసిన హైదరాబాద్ యూత్ అసెంబ్లీ (ఎన్జీవో)

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కచివని సింగారం ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన, ప్రభావంతమైన చదువు వాతావరణాన్ని కల్పించాలని లక్ష్యంతో, హైదరాబాద్ యూత్ అసోసియేషన్ (ఎన్జీవో), ఒక ప్రత్యేక సామాజిక మిషన్ చేపట్టి, కాచివాని సింగారం ప్రాథమిక పాఠశాలలో రూములన్నిటికీ దోమల తెరలు ఏర్పాటు చేశారు.
హైదరాబాద్ యూత్ అసెంబ్లీలో హైదరాబాద్లోని దాదాపు 45 కాలేజీల విద్యార్థులు కలిసి గత 13 సంవత్సరాలుగా ఇటువంటి ప్రాజెక్టులు చేస్తున్నారు, విద్యార్థులు సమాజ అభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టులు నిర్వహించాలని, ఈ ప్రయత్నం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించాలన్న ఆశయాన్ని కూడా హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ముందుకు తీసుకెళ్తుంది. హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులు స్వయంగా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మరియు స్థానికులతో చర్చించి తగిన ఏర్పాట్లు చేసి విద్యార్థులకు ఇది ఒక చిన్న కానుక కావచ్చు కానీ వారి భవిష్యత్తుకు, చదువుకు, ప్రగతికి ఇది పెద్ద అడ్డు కూడా



తొలగించినట్లు అవుతుందని సమస్త సభ్యులు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలోని అన్ని రూములకు దోమలు తెరలు వేయించడం ద్వారా పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇప్పుడు చదువుకోవచ్చు అని, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు గ్రీన్ సిగ్నల్




**తెలంగాణ ముచ్చట్లు :** :బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎట్టకేలకు పోలీసుల అనుమతి లభించింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతో త్సవ సభకు శనివారం సాయంత్రం నాడు వరంగల్ జిల్లా పోలీసులు అనుమతినిచ్చారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ చేశారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్ కుమార్‌లు పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో,కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరిగింది.ఆ అనుభవం దృష్ట్యా, రజ తోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది.శనివారం సాయంత్రం పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో,హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# 100 మంది కళాకారులకు జాతీయ బెస్ట్ సింగర్ అవార్డు ప్రదానం




**తెలంగాణ ముచ్చట్లు :** :తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరోష సరిగమలు కార్యక్రమంకు ప్రముఖ రచయిత్రి డాక్టర్ ధనాశి ఉషారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఆర్గనైజర్ నిరోష,కో ఆర్గనైజర్ డాక్టర్ ధనాశి ఉషారాణి,కో ఆర్గనైజర్ ఆజాద్ నిర్వహణ లో వివిధ జిల్లాలకు చెందిన సినీ విభావిరి కార్యక్రమం శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ లోటరి క్లబ్ లో ఘనంగా నిర్వహించారు.తెలుగు భాష అభివృద్ధికి మానసిక ప్రశాంతతకు నృత్యం పాటతో అందరిని చక్కగా అలరించిన గాయకులు ఆనందం వ్యక్తం చేశారు.వివిధ రాష్ట్రాల నుండి గాయనీ గాయకులు పాల్గొని ప్రతిభను కనపరిచినందున జాతీయ బెస్ట్ సింగర్ అవార్డుతో ప్రముఖ సింగర్ డాక్టర్ ధనాశి ఉషారాణి అందరినీ సత్కరించారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది

## వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**తెలంగాణ ముచ్చట్లు :** :రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గీసుగొండ మండల కో ఆర్డినేటర్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.ఆదివారం గీసుగొండ మండలంలోని దస్రు తండా గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో మండల కో ఆర్డినేటర్ నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు.అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానించిందని,రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలని పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.కుల మతాలను రెచ్చగొడుతూ బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఆరోపించారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై,భారత రాజ్యాంగం పై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో టీపిసిసి జనరల్ సెక్రెటరీ,మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య,నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కోమురారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు బాధావత్ రమేష్,మహిళా మండల అధ్యక్షురాలు జక్కుల సరిత,జిల్లా నాయకులు సాయిలు, ప్రభాకర్,సమన్వయ కమిటీ సభ్యులు కూసం రమేష్,దూల వెంకన్న,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాధవత్ రమేష్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ నాగారాపు స్వామి,లావుడ్యా రాజు,సోషల్ మీడియా ప్రతినిధి హలవత్ వీరాన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.





# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదం

- ప్రస్తుతం దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతుంది
- మొత్తం రాజ్యాంగాన్నే మార్చే కుట్ర జరుగుతుంది
- రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే... రాజ్యాంగం మనల్ని కాపాడుతుంది
- రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాలి
- ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలిసి వచ్చి విజయవంతం చేయాలి

**తెలంగాణ ముచ్చట్లు :** :బాపును గౌరవించుకోవాలి,అంబేద్కర్ ను గౌరవించుకోవాలి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికే జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్ కేఆర్ నాగరాజు,జై బాపు జై భీమ్ జై సంవిధాన్ స్టేట్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డివిజన్ కో ఆర్డినేటర్ తోట పవన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదమని అన్నారు.దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపును మర్చిపోతున్నారని,దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదమని తెలిపారు.బాపు గురించి,ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళు ళ్ళ జిర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు,రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు.రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని,రాజ్యాంగంలో మార్పులు చేయాలని,రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలిసి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ






రాష్ట్ర,జిల్లా,మండల,డివిజన్ స్థాయి నాయకులు,మహిళలు,యూత్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నా

## వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు






**తెలంగాణ ముచ్చట్లు :** :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి ప్రకాష్ ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన కుటుంబాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు,కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని కొనియాడారు. దళితులందరూ మద్యం,మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి నాయకులు పులి అనిల్ కుమార్,దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను సంపూర్ణంగా గౌరవించింది బీజేపీ మాత్రమే

**కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అనేకసార్లు అవమానించింది**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**





**తెలంగాణ ముచ్చట్లు :** :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీయే అనేక సార్లు అవమానించిందని,ఆయన ఆనవాళ్ళను సమూలంగా తుడిచి పెట్టేయాలని ప్రయత్నంచిందని,బీజేపీ మాత్రం అంబేద్కర్ ను సంపూర్ణంగా గౌరవించిందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గ జంక్షన్ లో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు సమక్షంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శుద్ది చేసి,పరిసరాలను శుభ్రం చేశారు.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు చింతా సాంబమూర్తి హాజరయ్యారు.వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ రామిండ్ల బాబురావు,జిల్లా ఎస్సీ మోర్చా పదాధికారులు వైదం వీరస్వామి,ఉసిల్ల దయాకర్,కంజర్ల విజయ్,మారుమూల ప్రవీణ్, జన్ను ఆరోగ్యం,చింతల నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి,గడల కుమార్,మాచర్ల దీన్ దయాల్, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, బీజేపీ నాయకులు అల్లి అజయ్,కందుకూరి శ్రీనివాస్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం

**కాలిపోయిన విలువైన వస్తువులు,నగదు**





**తెలంగాణ ముచ్చట్లు :** అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం అయి విలువైన వస్తువులు,నగదు కాలి బూడిదయ్యాయి.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని బుడగ జంగాల కాలనిలో నివాసం ఉంటూ కడెం రాజు జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం రాజు భార్య నాగమణి పూజ చేసి దీపం వెలిగించి మంచి నీరు పట్టడం కోసం బయటకి వెళ్ళింది.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు చెలరేగి గుడిసె కాలి లోపల ఉన్న బట్టలు,బియ్యం,దాచుకున్న డబ్బులు దాదాపు 15,000 రూపాయలు కాలి బుడిద కావడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు.అగ్నిప్రమాదం గమనించిన స్థానికులు బిందెలతో నీళు పోసి మంటలు ఆర్పారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమాన్ని ఆపేది లేదు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూనే మరోపక్క సంక్షేమ పథకాల అమలుచేస్తుందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఖాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో ఖాజీపేట దర్గా పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు.అందులో భాగంగానే సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు మద్దతు ధరతో పాటు అదనంగా 500బోనస్ అందిస్తోందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని,రైతులు తమ పంటను అమ్మిన రెండు మూడు రోజులలో డబ్బులు అందే విధంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని నిర్వాహకులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా పేదలకు సంక్షేమ పథకాలు ఆపకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు,ఆశీర్వాదలు ఉండాలని కోరారు.అలాగే వ్యవసాయ అధికారులందరూ రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను తెలియజేయాలని అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి వారికి సమాచారం అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మందలించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ వనం రెడ్డి,డిసిఓ సంజీవ రెడ్డి,ఏవో సంతోష్,ఎమ్మార్వో బావుసింగ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,ఖాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్,అర్జును గౌడ్,64వ డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్,మహిళా మండల అధ్యక్షురాలు నీలం రజిని,మండల,గ్రామ,స్థాయి నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# భూమనపై టీటీడీ బోర్డ్ చైర్మన్ సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ ముచ్చట్లు :** తిరుపతి, ఏప్రిల్ 13: తిరుపతి గోశాలలో వందలాది గోవులు మరణించాయంటూ ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు. ఆదివారం తిరుపతిలో బీఆర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. హిందూ వ్యతిరేక అయిన భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయడం దురదృష్టకరమన్నారు. ఆయన హిందువే కాదు.. ఆయనవన్నీ వేషాలేనంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మండిపడ్డారు. ఆయన.. తన పిల్లలకు ఏ సంప్రదాయంలో వివాహం చేశాడో అందరికీ తెలుసునన్నారు.

ఐదారు నెలల తమ పాలనలో టీటీడీలో గతంలో ఏమేమి జరిగిందో చూశామని చెప్పారు. అన్నింటిలోనూ భూమన కరుణా కర్ రెడ్డి కమిషన్లు దండుకొన్నారన్నారు. ఆయన ఈ పదవి నుంచి దిగి పోతూ.. రూ.1600 కోట్ల ఇంజనీరింగ్ వర్క్స్‌కు ఆర్డర్ ఇచ్చారని ఈ సందర్భంగా బీఆర్ నాయుడు వివరించారు. ఈ వర్క్స్ పొందిన వారి నుంచి కరుణాకర్ రెడ్డి 8 నుంచి 10 శాతం మేర కమిషన్ తీసుకున్నాడని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయలేదు.. కమీషన్ల చైర్మన్‌గా పని చేశాడని వ్యంగ్యంగా పేర్కొన్నారు. కమీషన్ లేకుండా ఆయన ఏ పని చేయలేదని కుండు బద్దలు కొట్టారు. ప్రతి దాంట్లో కమీషన్ తీసుకున్న వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి అని.. అలాంటి వ్యక్తి భూమిపైనే పుట్టకూడదని ఆ దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామిని తాను ప్రార్థిస్తున్నానని చెప్పారు. దేవుడు సొమ్ము తిన్నవాడు.. ఇంత వరకు బతికి బట్టకట్టలేదన్నారు. దేనికైనా టైం రావాలని.. భగవంతుడు కచ్చితంగా శిక్షిస్తాడని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి భయం, భక్తి రెండూ లేవన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని బతికితే మంచిదని భూమన కరుణాకర్ రెడ్డిని బీఆర్ నాయుడు హెచ్చరించారు. కరుణాకర్ రెడ్డికి చుక్కలు చూపిస్తా.. మాములుగా ఉండదని ఈ సందర్భంగా ఆయన వార్నింగ్ ఇచ్చారు. గోవుల మృతిపై తప్పుడు ప్రచారం చేయడం వెనుక తొక్కిసలాటలో సస్పెండ్ అయిన హరినాథ్ రెడ్డి ఉన్నాడన్నారు. తనకు తెలిసి తొక్కిసలాట ఘటనలో హరినాథ్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి కుట్ర కూడా ఉండవచ్చని ఆయన సందేహం వ్యక్తం చేశారు.గోవులపై దుష్ప్రచారం చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెడతామన్నారు. ఇతర మతస్థులపై ఇలా పడమని.. ఆ తర్వాత వాళ్ల సంగతి ఏమవుతుందో చూడమంటూ భూమన కరుణాకర్ రెడ్డికి సూచించారు. తాము తక్కువగా కనిపిస్తున్నామా? రాజకీయంగా పోరాడాలనుకుంటే రాజకీయాలు చేయొచ్చునని భూమనకు బీఆర్ నాయుడు తెలిపారు. తనతో పెట్టుకోంటే పర్సనల్‌గా వస్తానన్నారు. టీటీడీని అభాసుపాలు చేయడం ద్వారా రాజకీయాలు చేయడం తగదని భూమన కరుణాకర్ రెడ్డికి బీఆర్ నాయుడు సూచించారు.టీటీడీ నిర్లక్ష్యం వల్ల తిరుపతిలోని గోశాలలో వందలాది గోవులు మరణించాయని తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. అంతేకాకుండా.. గతంలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను కూటమి ప్రభుత్వం తుడిచేస్తోందని ఆయన ఆరోపించారు.మరోవైపు గోశాలలో గోవులు మరణించాయంటూ అందుకు సంబంధించిన చిత్రాలను సోషల్ మీడియా సాక్షిగా పోస్ట్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ బోర్డు స్పందించింది. ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతోన్నాయంటూ టీటీడీ శుక్రవారం అధికారిక ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.

# ఓవైపు వర్షం..మరోవైపు ఉక్కపోతకు కారణాలేంటి..?

**తెలంగాణ ముచ్చట్లు :** తెలుగు రాష్ట్రాల్లో విభిన్నవాతావరణం జనాన్నిఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఒక్కపోత..మరోవైపు అకాల వర్షాలతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రెండు రోజులు రాష్టానికి ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. సోమ, మంగళవారం ఎండలు దంచి కొడతాయని వార్నింగ్ బెల్ మోగించింది. పలు జిల్లాలకు హెచ్చరికలు కూడా జారీ చేశారు అధికారులు. సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని రిపోర్ట్ చెబుతోంది. అంతేకాదు కొన్ని చోట్ల వడ గాల్పులు వీచే అవకాశం ఉండడంతో హెచ్చరికలు జారి చేశారు. మధ్యాహ్నం 11 నుంచి 3 గంటల మధ్య బైటికి రావద్దని %ఐఎం% సూచించింది. ఆదివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో, అటు ఏపీలోనూ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రానున్న రెండు రోజులు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నివేదికల ప్రకారం, రాయలసీమ, పల్నాడు, గుంటూరు, ఉత్తరాంధ్రలో ఉష్ణోగ్రతలు 41-43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42.7 డిగ్రీల వరకు చేరుకున్నాయి. ఈ ఉష్ణోగ్రతలు సాధారణ సీజనల్ ఉష్ణోగ్రతల కంటే 2-3 డిగ్రీలు ఎక్కువే. అదే సమయంలో, బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మహనీయుల ఆశయాల కొనసాగింపు యాత్రే మహనీయుల స్ఫూర్తి యాత్ర

**తెలంగాణ ముచ్చట్లు :** :మహనీయుల ఆశయాల కొనసాగింపు యాత్రే మహనీయుల స్ఫూర్తి యాత్ర అని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జక్కి శ్రీకాంత్ అన్నారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అధ్యక్షతన మహనీయుల స్ఫూర్తి యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజు,సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల బాలరాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం నుండి వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో మహనీయుల స్ఫూర్తి యాత్ర మూడు రోజులపాటు కొనసాగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముగింపు యాత్ర కొనసాగుతూ గ్రామంలోని ప్రజలకు మహనీయుల జీవిత చరిత్ర వారి ఆశయాలను తెలియజేసే విధంగా ప్రచారం కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా మహనీయులైన బుద్ధుడు అశోక మహారాజ్,సంతు రవిదాస్,శివాజీ మహారాజ్,మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే,సాహు మారాజ్,నారాయణ గురు పేరియర్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాపు జగ్జీవన్ రావ్,మాన్యశ్రీ కాన్సిరాం



ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామాన పరిచయం చేస్తూ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబు,జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,జిల్లా కోకన్వీనర్,జంగిలి భాస్కర్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు నందిపాక భాస్కర్,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కొండేటి మహేందర్,అయిత యాకాంతం,గుర్రాల నాగరత్నం,ఎలుమకంటి ఎల్లయ్య,రమేష్,శ్రీనివాస్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తెలంగాణ ముచ్చట్లు :** :రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో పౌర్ణమి గ్రామైక్య సంఘం ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని డిఆర్డివో కౌసల్యతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని,దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందన్నారు. ఈ సన్న బియ్యంతో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ కుమార్,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు,ఎంపీడీవో,ఎంఆర్ఓ, వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## సన్న వడ్లకు ఎం.ఎస్.పి తో పాటు 500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం

## దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

## రైతు భరోసాతో పాటు సన్నాలకు 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**నమస్తే హైదరాబాద్ :** :రైతులు క్షేమంగా ఉండాలి,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి,అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా,కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం,సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు,మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలనే ఐకేపీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వరంగల్,హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నర్సింహా రెడ్డి,బొంపల్లి దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.





# నల్లారి ఫ్యామిలీ నుంచి మూడోతరం పొలిటికల్ ఎంట్రీ?

**తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి చిత్తూరు జిల్లా పాలిటిక్స్‌లో ఆ కుటుంబాకో ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు 5 దశాబ్దాలకుపైగా యాక్టివ్ పాలిటిక్స్ లో ఉన్న ఆ కుటుంబం 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసింది. మాజీ సీఎం నల్లారి కిరణ్, నల్లారి కిషోర్ అన్నదమ్ములిద్దరూ చెరో పార్టీ నుంచి బరిలో దిగి అదృష్టాన్ని పరీక్షించు కున్నారు. పీలేరు నుంచి పోటీ చేసిన తమ్ముడు నల్లారి కిషోర్ టీడీపీ ఎమ్మెల్యే గా గెలిస్తే, బీజేపీ నుంచి రాజంపేట పార్లమెంట్ కు పోటీ చేసిన అన్న నల్లారి కిరణ్ ఓడి పోయారు. పీలేరు అసెంబ్లీకి వరుసగా మూడోసారి పోటీ చేసిన కిషోర్ కు ఓటర్లు పట్టం కట్టగా, రాజంపేట పార్లమెంటు నుంచి తొలిసారి లోక్ సభకు పోటీ చేసిన అన్న నల్లారి కిరణ్ కు మాత్రం ఓటమి తప్పలేదు. అయితే నల్లారి ఫ్యామిలీ కున్న ఇమేజ్ కు తగ్గట్టుగానే ఇప్పుడు మూడో తరం వారసత్వం తెరమీదికి వస్తోంది. ఇప్పట్లో ఎన్నికలు లేకపోయినా అప్పుడే నల్లారి ఫ్యామిలీ నుంచి పొలిటికల్ వారసత్వం హడావుడి కొనసాగుతోంది. ఈ విషయమే ఇప్పుడు పీలేరులో చర్చగా మారింది. మాజీ సీఎం కిరణ్ కొడుకు నిఖిలేష్ రెడ్డి యాక్టివ్ కావడం చూస్తే అదే నిజమనిపిస్తుంది. ఎంబీఏ పూర్తిచేసిన నిఖిలేష్ రెడ్డి ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిజినెస్ లో రాణిస్తుండగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో తండ్రి కిరణ్ వెంట రాజకీయ అడుగులు వేయడం ప్రారంభించారు. రాజంపేట ఎంపీగా పోటీ చేసిన తండ్రి కిరణ్ ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించడంతో కొడుకు సత్తా తండ్రికి అర్థమైంది. సొంతూరి కే కాకుండా కిరణ్ ఎక్కడికి వెళ్లినా తండ్రి వెంట నడుస్తున్న కొడుకు పొలిటికల్ ఎంట్రీ ఖాయమన్న చర్చ కు దారి తీసింది. ఇప్పటిదాకా కొడుకు నికిలేష్ రెడ్డిని తన వారసుడని కిరణ్ చెప్పకపోయినా స్థానిక లీడర్లకు, కేడర్ కు పరిచయం చేసి వాళ్లతో మమేకమయ్యేలా ప్రయత్నిస్తున్నారు. నిఖిలేష్ రెడ్డి కూడా అదే రీతిలో దూసుకుపోతున్నారు. కలుపుగోలుగా కేడర్ తో నడుచుకుంటున్న నికిలేష్ రెడ్డి నల్లారి ఫ్యామిలీ లో మూడో తరం రాజకీయాల్లోకి వచ్చిందన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. నిఖిలేష్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కన్ఫర్మ్ అయితే ఆయన పోటీ చేసే స్థానం ఏదన్న దానిపైనా చర్చ ప్రారంభమైంది. ఇప్పటికే పీలేరు ఎమ్మెల్యేగా బాబాయ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తుండగా నిఖిలేష్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీ పై కేడర్ లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. నిఖిలేష్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే పోటీ చేసేదెక్కడన్న చర్చ కూడా కేడర్ లో వినిపిస్తోందట. 2029 ఎన్నికలే నిఖిలేష్ రెడ్డి టార్గెట్ అయితే పోటీ చేసే నియోజకవర్గం ఏదన్న దానిపై కేడర్ లో ఉత్కంఠ నెలకొంది. బాబాయ్ ఎమ్మెల్యే గా ఉన్న పీలేరు నుంచి బరిలో ఉంటారా.. లేదంటే తండ్రి పోటీ చేసి ఓడిపోయిన రాజంపేట పార్లమెంటు నుంచి పోటీ చేస్తారా అన్న విషయాన్ని కూడా కేడర్ చర్చించు కుంటోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే కొత్తగా ఏర్పడబోయే నియోజకవర్గానికి వెళ్తారా%ా% లేదంటే నల్లారి ఫ్యామిలీకి బలమైన బంధు గణం ఉన్న తంబళ్లపల్లి ని నిఖిలేష్ రెడ్డి ఎంచుకుంటారా అన్నదానిపైనా చర్చ నడుస్తోంది. అయితే ఎవరికీ అంతుపట్టని కిరణ్ వ్యూహం, అంతు చిక్కని ఆంతర్యంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# సినిమా



## ప్రభుదేవా గురించి సంచలన కామెంట్స్ చేసిన మాజీ భార్య..

టాలీవుడ్ నటుడు కమ్ డైరెక్టర్ ప్రభుదేవా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒకప్పుడు హీరోగా, నటుడిగా ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. కానీ కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో అంతగా సినిమాల్లో కనిపించడం లేదు. ప్రభుదేవా ఎక్కువగా సినిమాలతో కాకుండా తన పర్సనల్ లైఫ్ తో వార్తలలో నిలిచింది. మొదటి భార్యతో విడాకులు.. ఆ తర్వాత హీరోయిన్ నయనతారతో ప్రేమ, పెళ్లి వరకు వచ్చి ఆ వెంటనే బ్రేకప్.. చివరకు మరో డాక్టర్ ను పెళ్లి చేసుకున్నాడు ప్రభుదేవా. ఇటీవలే తన భార్య, కూతురితో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కొన్ని రోజుల క్రితం ప్రభుదేవా తన కొడుకు ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రభుదేవా మాజీ భార్య రామలత ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ప్రభుదేవా గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది.ప్రభుదేవా తెలుగు, తమిళం, హిందీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో కనిపించారు. ఇప్పుడు ఎక్కువగా హిందీలో చిత్రాలను తెరకెక్కిస్తున్నారు. అలాగే అప్పుడప్పుడు తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో పాటలకు కొరియోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. ప్రభుదేవా, రామ్‌లత్ 'హిందూ' సినిమా చిత్రీకరణ సమయంలో ప్రేమలో పడ్డారు. ఈ సినిమాతోనే ప్రభుదేవా హీరోగా తమిళ చిత్రపరిశ్రమలోకి తెరంగేట్రం చేశారు. ఆ దంపతులకు ముగ్గురు కుమారులు. అందులో ఒకరు అనారోగ్యంతో మరణించారు. నయనతారతో ప్రేమలో పడిన తర్వాత ప్రభుదేవా తన మొదటి భార్య రామలతకు విడాకులు ఇచ్చారు. కానీ కొన్ని రోజులకే నయనతారతోనూ విడిపోయారు. తాజాగా రామలత మాట్లాడుతూ.. 'మా కొడుకు పట్ల మాకు చాలా గర్వంగా ఉంది. ఇన్ని సంవత్సరాలు నా కొడుకు డ్యాన్స్ పట్ల అంతగా ఆసక్తి చూపించలేదు. కానీ గత రెండేళ్లలో పూర్తిగా మారిపోయింది. అతడు డ్యాన్స్ కోసం ఎంతో కష్టపడుతున్నాడు. తన తండ్రి రక్తం తనలో ప్రవహించడం వల్లే ఈ మ్యాజిక్ జరిగింది. విడాకుల తర్వాత ప్రభుదేవా నాకు ఎంతో మద్దతుగా ఉంటాడు' అంటూ చెప్పుకొచ్చింది.



## కొబ్బరి తింటే ఒంట్లో కొలెస్ట్రాల్ పెరుగుతుందా?



దక్షిణాదిన ముఖ్యంగా కర్ణాటక, తమిళనాడుతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కొబ్బరి లేకుండా ఏ వంటకాలు పూర్తి కావు. వంటల్లో చాలా మందికి కొబ్బరిని ఉపయోగించడం అలవాటు ఉంటుంది. కానీ ఈ వేసవిలో కొబ్బరి మన శరీరానికి మంచిదా? కాదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. వేసవిలో వంటలలో కొబ్బరి ఉపయోగిస్తే ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం. నిజానికి మన శరీరంలో మూడు రకాల కొలెస్ట్రాల్ ఉంటుంది. %ఎణా% (అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్) అనేది మంచి కొలెస్ట్రాల్. ఇది మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. %ాణా% (తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్)తోపాటు %ు+ా% (ట్రైగ్లిజరైడ్) అనే రెండు రకాల చెడు కొవ్వులు ఉంటాయి. అవి చాలా ఎక్కువగా ఉంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే దీన్ని అదుపులో ఉంచుకోవాలి.మన శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయకపోతే, అధిక కొలెస్ట్రాల్ వచ్చే ప్రమాదం ఉంది. ఇన్సులిన్ అనేది మన శరీరంలోని ఒక పదార్థం. ఇది మనం తినే ఆహారాన్ని శక్తిగా మార్చడానికి సహాయపడుతుంది. అది సరిగ్గా పనిచేయకపోతే కొవ్వు పేరుకుపోతుంది. అందుకే మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి ప్రయత్నించడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా నివారించవచ్చు.

గుండె రక్త నాళాలలో అడ్డంకులు ఏర్పడితే, రక్త సరఫరా తగినంతగా ఉండదు. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అందువల్ల కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకు ఆరోగ్యకరమైన ఆహారం, వైద్యుల సలహాలను పాటించాలి. ట్రాన్స్ ఫ్యాట్స్ అని పిలువబడే కొన్ని రకాల అసంతృప్త కొవ్వులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. ఇవి సాధారణంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, వేయించిన ఆహారాలలో కనిపిస్తాయి. మనం తీసుకునే ఆహారంలో ఈ కొవ్వులు ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలి. లేకపోతే ఆరోగ్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

## డ్రమ్‌లు నీలం రంగులో ఎందుకు ఉంటాయి?



భారతదేశంలో ప్లాస్టిక్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అలాగే దాని డిమాండ్ కూడా నిరంతరం పెరుగుతోంది. నీలం రంగు ప్లాస్టిక్ డ్రమ్ములను వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా ఉపయోగిస్తారు. అటువంటి పరిస్థితిలో ఈ డ్రమ్ములను ఎలా తయారు చేస్తారు? వాటిలో ఎలాంటి రసాయనాలు ఉపయోగిస్తారు? వీటిని ఏ కంపెనీలు తయారు చేస్తాయి? వాటి ధర ఎంత? పూర్తి వివరాలు తెలుసుకుందాం.ఈ డ్రమ్ దేనితో తయారు చేస్తారు?

%×ూా% ప్యాకేజింగ్ ప్రకారం.. ఈ డ్రమ్ములను %ఎణూజు% (హై-డెన్సిటీ పాలిథిలిన్) అనే ప్రత్యేక ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. %ఎణూజు% అనేది బలమైన, మన్నికైన, రసాయనికంగా స్థిరమైన ప్లాస్టిక్. ఇది చాలా పదార్థాలతో చర్య జరపదు. ఇది ఆహారం, మందులు, రసాయనాలు, ప్రమాదకరమైన వ్యర్థాలను నిల్వ చేయడానికి అనువైనదిగా చేస్తుంది. %ఎణూజు% డ్రమ్స్ ప్రత్యేక అచ్చు యంత్రాల సహాయంతో తయారు చేస్తారు. దీనితో వాటిని ఏకరీతి, గుండ్రని ఆకారాలలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చు. ఈ ప్రక్రియ వల్ల వాటి ఖర్చు కూడా తగ్గుతుంది.

రంగు ఎప్పుడూ నీలం రంగులోనే ఎందుకు ఉంటుంది?

ఈ డ్రమ్స్ రంగు నీలం రంగులో ఉంటుంది. ఎందుకంటే ఈ రంగు ఇతర రంగుల కంటే సూర్యుని అతినీలలోహిత (%ఖఎ%) కిరణాల ప్రభావాల నుండి బాగా రక్షిస్తుంది. నీలం రంగు ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ డ్రమ్స్ దీర్ఘకాలం మన్నిక కలిగి ఉంటాయి. ఈ డ్రమ్‌లో పర్యావరణానికి తక్కువ హానికరం కలిగిస్తాయి.ఇది ఎక్కడ ఉపయోగించబడుతుంది?

ఈ డ్రమ్ములను ఎక్కువగా కర్మాగారాలు, గిడ్డంగులు, రసాయన కర్మాగారాలు, ఫార్మా కంపెనీలలో ఉపయోగిస్తారు. వీటిని ద్రవాలు, నూనెలు, రసాయనాలు, ఆహార పదార్థాలు, వ్యర్థాల కోసం ఉపయోగిస్తారు. కొన్ని డ్రమ్‌లు మూతలు, నాజిల్‌లు, లైనర్లు వంటి అటాచ్‌మెంట్‌లతో కూడా వస్తాయి. వాటిని ఉపయోగించడం మరింత సులభతరం చేస్తుంది.

ధర ఎంత? భారతదేశంలోని చాలా కంపెనీలు ఇటువంటి డ్రమ్‌లను తయారు చేస్తాయి. కానీ వాటి తయారీదారులలో ఎక్కువ మంది %మీావీజు% వర్గంలోకి వస్తారు. అందుకే ధరలు, నాణ్యత కంపెనీ నుండి కంపెనీకి మారవచ్చు. ఉదాహరణకు.. పిరమిడ్ టెక్నోప్లాస్ట్ లిమిటెడ్ అనే కంపెనీ 50 లీటర్ల సామర్థ్యం గల నీలిరంగు ప్లాస్టిక్ డ్రమ్‌లను పెద్ద పరిమాణంలో తయారు చేస్తుంది. వాటి ధర డ్రమ్ముకు దాదాపు రూ.250. కానీ కనీసం 100 డ్రమ్స్ ఆర్డర్ చేయాలి. అదే సమయంలో 200 నుండి 250 లీటర్ల సామర్థ్యం కలిగిన నీలిరంగు ప్లాస్టిక్ డ్రమ్ములు %×అఎఖుహీూ=% వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా అందుబాటులో ఉన్నాయి. వాటి ధర డ్రమ్ముకు దాదాపు రూ.600

## 20 బంతుల్లో ముంబైకి మెంటలెక్కించిన సెంచరీల సుల్తాన్




ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరుగుతోన్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఇంపాక్ట్ ప్లేయర్ కరుణ్ నాయర్ 1077 రోజుల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రీఎంట్రీ ఇచ్చాడు. అంటే కరుణ్ నాయర్ 2022 తర్వాత తన తొలి %×ూా% క్యాప్‌ను అందుకున్నాడు. 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఆ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు.2024/25లో దేశీయ సీజన్‌లో సెంచరీల వర్షం కురిపించిన కరుణ్ నాయర్‌ను 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 50 లక్షలకు సొంతం చేసుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో నాయర్ ఆరు ఇన్నింగ్స్‌లలో 177 స్ట్రైక్ రేట్‌తో 255 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.కేఎల్ రాహుల్‌ను ముందు పంపించే అవకాశం ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఉంది. కానీ, కరుణ్ నాయర్‌కు ఛాన్స్ ఇచ్చింది. 7 ఏళ్ల తర్వాత ఐపీఎల్ తొలి మ్యాచ్ ఆడుతోన్న కరుణ్ నాయర్ ఎంతో పట్టుదలతో కనిపించాడు. కరుణ్ నాయర్ ఊచకోతకు ఎంఐ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ కూడా తలవంచక తప్పలేదు. పవర్ ప్లే చివరి బంతికి కరుణ్ నాయర్ 2 పరుగులు పూర్తి చేసి 22 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ 8 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. గాయం కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఓపెనర్ ఫాఫ్ డు ప్లెసిస్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేదు. దీంతో కరుణ్ నాయర్ రీఎంట్రీకి ఛాన్స్ దక్కింది. వచ్చిన అవకాశాన్ని కరుణ్ నాయర్ ఎంతో చక్కగా ఉపయోగించుకున్నాడు. 89 పరుగులు చేసి పెవిలియన్ చేరిన కరుణ్.. 12వ ఓవర్లో ఢిల్లీ క్యాపిటల్స్ మూడో వికెట్ కోల్పోయింది. ఆ ఓవర్ నాలుగో బంతికి కరుణ్ నాయర్‌ను మిచెల్ సాంట్నర్ బౌల్డ్ చేశాడు. నాయర్ 89 పరుగులు చేశాడు. ఇందులో 12 ఫోర్లు, 5 సిక్స్‌లు బాదేశాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in